క్లుప్తంగా

నూతన పాలకవర్గం ఎన్నిక



నూతన పాలకవర్గ సభ్యులు

కేతేపల్లి: మండలంలోని కాసనగోడు మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అన్నపూర్ణ సమక్షంలో నిర్వహించి ఎన్నికల్లో మొదట 9 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. అనంతరం వారిలో నుంచి కమిటీని ఎన్నుకున్నారు. సంఘం చైర్మన్‌గా వీరమళ్ల వెంకటేష్, వైస్ చైర్మన్‌గా పోల్దాస్ రమేష్, కార్యదర్శిగా తిరుపతి సైదులు, డైరెక్టర్లుగా వీరమళ్ళ సతీష్, ముద్రబోయిన వెంకన్న, ముద్రబోయిన జగన్, తిరుపతి విజయ, అల్లి వెంకటేశ్వర్లు, వెలుగు దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు.

రివార్డు అందుకున్న కానిస్టేబుల్



రివార్డు అందుకుంటున్న అభిజిత్‌రెడ్డి

కేతేపల్లి: నేర పరిశోధనలో చూపిన ప్రతిభకు గాను కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎ.అభిజిత్‌రెడ్డి రూ.2వేల రివార్డు అందుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మిస్సింగ్, దొంగతనం, ఇప్పలగూడెం గ్రామంలో జరిగిన వ్యక్తి దారుణ హత్య తదితర కేసుల ఛేదనలో అభిజిత్‌రెడ్డి నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ చూపారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఐ శివతేజ రూ.2వేల రివార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు.

ముగిసిన శిక్షణ శిబిరం



సర్టిఫికెట్లు అందజేస్తున్న సుదర్శన్

నల్లగొండ టూటౌన్: కరాటే నేర్చుకోవడం ద్వారా ఆపద సమయంలో ఆత్మరక్షణ పొందవచ్చని జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ అన్నారు. నల్లగొండలో ఆదివారం జరిగిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే కరాటే నేర్చుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టు టెస్టింగ్ చేసి సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ మాస్టర్ పవన్, నగేష్, నాగార్జున, నిఖిల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు



రోగులతో మాట్లాడుతున్న డాక్టర్

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో ఉన్న శ్రీ సత్యసాయి మందిరంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఏవీఐఎస్ ఆస్పత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో కాళ్లలో సిరల వాపు వ్యాధి(వేరికోస్ మెయిన్స్), కీళ్ల నొప్పికి దీర్ఘకాలిక ఉపశమనం, మోకాలి నొప్పులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఆస్పత్రికి రిఫర్ చేశారు. డాక్టర్లు మల్లీశ్వరి, జగదీష్, వంశీ, రాజ్‌నాథ్‌ల ఆధ్వర్యంలో దాదాపు 100 మందికిపైగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ గర్రె శ్రీనివాస్, సేవా సమితి జిల్లా అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాస్, ప్రతినిధులు మిట్టపల్లి యాదగిరి, పారేపల్లి రంగయ్య, యాదగిరి, బ్రహ్మయ్య, సత్యనారాయణ, లక్ష్మణ్, నాగమణి, కాంతమ్మ, పద్మ, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు ఆదివారం ముగిశాయి. శనివారం రాత్రి కంఠమహేశ్వర స్వామి, సురమాంబ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలి వచ్చి కల్యాణం వీక్షించారు. వేడుకల్లో గౌడ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారికి వస్త్రాలు సమర్పిస్తున్న భక్తులు

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ: జెండా ఎగురవేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ కార్యాలయం ఆవరణలో..

నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జెడ్పీ కార్యాలయంలో చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, బి.శ్రీనివాసరావు, తిరుపతయ్య, భూమయ్య, నాగయ్య, ముజీబుద్దీన్, కొప్పు రాంబాబు, కె. నరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, బీజేపీ ఫ్లోర్‌లీడర్ ప్రసాద్, వివిధ పార్టీల కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో ..

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. రామచంద్రరావు జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజుయాదవ్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మహేష్ కాశమ్మ, రాఖీ, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండ పట్టణం పెద్ద గడియారం సెంటర్లో ఉన్న అమర వీరుల స్తూపం వద్ద మున్సిపల్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

12వ బెటాలియన్‌లో..

నల్లగొండ రూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో కమాండెంట్ సత్యశ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. సీహెచ్.ఆంజనేయరెడ్డి, షర్మిలాదేవి, పోలీసులు పాల్గొన్నారు.

ఎంజీయూలో..

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మహాత్మగాంధీ యూనివర్సిటీ ఆవరణలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా.ప్రేమ్‌సాగర్, మార వెంకటరమణారెడ్డి, దోమల రమేష్, మిర్యాల రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జిల్లా కోర్టులో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

తిప్పర్తి మండల కేంద్రంలో..

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు తిప్పర్తి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మిలింగారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో..



కనగల్: ఎంపీడీఓ కార్యాలయంలో..

కనగల్‌లో..

కనగల్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎస్.కె. కరీంపాషా జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఆదివారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమురుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజశేఖర్‌లు జెండాలు ఎగురవేశారు.

కేతేపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఆదివారం కేతేపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి అర్చన, ఆయుర్వేద వైద్యాధికారి రాంచంద్రయ్య, ఏఓ బి.పురుషోత్తం పాల్గొన్నారు.

కట్టంగూర్ : తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, పీహెచ్‌సీలో శ్వేత, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీను జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: తెలంగాణ ఆవిర్భావ వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు, ఎలికట్టెలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, వెలిమినేడు గ్రంథాలయంలో దేశబోయిన నర్సింహ జాతీయ జెండాలను ఎగురవేశారు.



నల్లగొండ : జిల్లా కోర్టులో జెండాకు వందనం చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి నాగరాజు



నల్లగొండ టూటౌన్ : జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు



మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..



గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో..

నార్కట్‌పల్లి : తెలంగాణ అవతరణ వేడుకలను మండలంలోని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఈజీఎస్ కార్యాలయంలో ఎంపీడీఓ ఉమేష్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ గిరిప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శాలిగౌరారం: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మండలంలో ఘనంగా జరిగాయి. తహసీల్దార్ ఎండి అన్వర్‌హుస్సేన్, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కర్నాటి స్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సీ.హెచ్ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ కవిత జెండాలు ఎగురవేశారు. ఎంపీడీఓ పూజ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గట్టుప్పల్, చండూరు మండలాల పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చండూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అవ్వారి గీత జెండాలు ఎగురవేశారు.

మర్రిగూడ: మండల వ్యాప్తంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గండికోట రాజమణిహరికృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, నాంపల్లి సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎ.నవీన్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కె.రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాంపల్లి మండలంలో..

నాంపల్లి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మునుగోడు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



నాంపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



నార్కట్‌పల్లి : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వరరావు



నల్లగొండ రూరల్: జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ సత్య శ్రీనివాసరావు



కట్టంగూర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



నల్లగొండ : వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు



చండూరు : మండల పరిషత్ కార్యాలయంలో..



చిట్యాల : పోలీస్ స్టేషన్‌లో..



శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కేతేపల్లి : జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా



చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసా ఇస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేకల పాపయ్యకు మంజూరైన రూ.2 లక్షల విలువ గల బీమా చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం నార్కట్‌పల్లిలోని తన కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రేకల భిక్షం, పులిగిల్ల వెంకన్న, ఆంజనేయులు ఉన్నారు.

సాయి మణికంఠ ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న దైద రవీందర్

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో ఆదివారం 14వ వార్షికోత్సవాన్ని పురోహితులు ఘనంగా నిర్వహించారు. గురుస్వామి వంగూరి లక్ష్మయ్య, ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప, సాయిబాబా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి హోమం, కలశాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, నవాభిషేకం, పుష్పార్చన, పడిపూజ, సాయిబాబా హారతి, ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆలయ అభివృద్ధికి రూ.5016 అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, గుడిపాటి శివప్రసాద్, రావిరాల వెంకటేశ్వర్లు, నర్సింహ భక్తులు పాల్గొన్నారు.

అమరులకు నివాళి



నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

నల్లగొండ టూటౌన్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-143 ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆదివారం జిల్లా కేంద్రంలోని గడియారంలో అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండగోని జయశంకర్‌గౌడ్ , మామిడి దుర్గాప్రసాద్, దీకొండ రవిశంకర్, పిల్లలమర్రి శ్రీనివాస్, గాదె రమేష్, నకరికంటి శ్రీనివాస్, దండంపల్లి రవికుమార్, ముచ్చర్ల విజయ్, పోగుల రమేశ్, నీలకంఠ మధు, రాంప్రసాద్,హరి, ముచ్చర్ల శ్రీనివాస్, కత్తుల యశ్వంత్, కే శివకుమార్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడు మృతి

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కూరెళ్ల వెంకటఉదయకృష్ణ (58) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. రెండు నెలల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందాడు. కాస్త నయం కావడంతో ఇంటికి తీసుకురాగా ఎండ వేడిమికి తట్టుకోలేక మృతి చెందాడు. వెంకటఉదయకృష్ణ మృతదేహాన్ని బీజేపీ, ఇతర పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



వట్టిమర్తిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2003-04 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో అప్పటి హెచ్‌ఎం సుధాకర్‌రావు, ప్రస్తుత హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, గోవర్ధనచారి, అచ్చుత్‌రెడ్డి, చంద్రశేఖర్, జనార్దన్‌రెడ్డి, గురువారెడ్డి, రమేష్, రాధ, పూర్వ విద్యార్థులు నూతి లింగస్వామి, చెరుకుపల్లి శ్రీశైలం, కుక్కల మోహన్, మారగోని శ్రవణ్, ఉడుతల శివ, సాయిబాబ, మల్లేష్ పాల్గొన్నారు. అదేవిధంగా వట్టిమర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో 2006-07 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు బురహారుద్దీన్, అచ్చయ్య, సుందరయ్య, సత్తయ్య, పద్మ, శైలజలకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగర్ల నరేష్‌యాదవ్, నర్రా శ్రీకాంత్‌రెడ్డి, జాల రమేష్, రాచకొండ వెంకటేష్, నాగాటి విష్ణు, పావని, సరిత, ప్రశాంతి, స్వాతి, సుకన్య, జ్యోతి, మీనాక్షి, మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

నల్లగొండ టౌన్ : ఎంతోమంది ప్రాణత్యాగాలు, బలిదానాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో గత ప్రభుత్వం అమరుల స్వప్నం, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీపీఐ సీనియర్ నాయకుడు మల్లేపల్లి ఆదిరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, పబ్బు వీరస్వామి, బంటు వెంకటేశ్వర్లు, గురిజా రామచంద్రం, టి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి కల్యాణం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహా పూర్ణాహుతి వ్రతములు, ధ్వజ అవరోహణ నీరాజన మంత్ర పుష్పములు, ఆశీర్వచనాలు నిర్వహించారు. ఆలయ ఈఓ కె.కుశలయ్య, అర్చకులు శివప్రసాద్ శర్మ, హరీష్‌శర్మ, హనుమంతాచార్యులు రవిచంద్ర శర్మ, సిబ్బంది శేఖర్, గోదాదేవి, శ్రీను పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ నుంచి మర్రిగూడ బైపాస్ వరకు విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న ప్రధాన రోడ్డు.
-సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ